

మధిరలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల

# ‘భట్టి’వన్నీ ఒట్టి మాటలే..

- ఆయన స్థానికంగా ఉండని విషయాన్ని ప్రజలు గమనించారు
- అందుకే ఈ ఎన్నికల్లో సరైన జవాబు చెప్పేందుకు సిద్ధమయ్యారు
- మధిర పట్టణ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

మధిర, నవంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం గురించి స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతున్న మాటలన్నీ ఒట్టి మాటలేనని, ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు విమర్శించారు. ఆయన గడిచిన మూడు దఫాలుగా ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తున్నప్పటికీ ఆ తరువాత ఎప్పుడూ ఆయన స్థానికంగా ఉండని విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆయన సరైన సమాధానం చెప్పేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అదే సమయంలో స్థానికంగా ఉంటూ ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో తోడునీడగా ఉంటున్న తనను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ ఇక్కడి నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మధిర మున్సిపాలిటీలో సోమవారం పర్యటించిన ఆయన.. ఇల్లెందులపాడులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. అందుకోసం ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కారు గుర్తుపై ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. అదే సమయంలో తన పదవుల కోసం హైదరాబాద్, ఢిల్లీ చుట్టూ తిరుగుతూ నియోజకవర్గాన్ని పట్టించుకోని భట్టికి గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు దొండపాటి వెంకటేశ్వరరావు, మొండితోక లత, మొండితోక జయాకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, కరివేద సుధాకర్, ఆవుల రామకృష్ణ, జే.వీ.రెడ్డి, యన్నం శెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి

- ఇప్పటికే నియోజకవర్గాన్ని ఆయన అద్భుతంగా తీర్చిదిద్దారు
- మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారు
- కారేపల్లి పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

కారేపల్లి, నవంబర్ 27: సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ నియోజకవర్గాన్ని ఆయన ఎంతగానో తీర్చిదిద్దారని గుర్తుచేశారు. మరోసారి అవకాశమిస్తే ఆయన ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కారేపల్లి మండలంలో సోమవారం పర్యటించిన ఆయన.. విశ్వనాథపల్లి, బజ్యాతండా, వెంకిట్యాతండా, గిద్దెవారిగూడెం, కారేపల్లి, గేట్ కారేపల్లి, గంగారంతండా, కోమట్లగూడెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో ఏర్పడబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నూతన మ్యానిఫెస్టోను అమలుచేస్తారని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన ప్రజలు మదన్‌లాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మాలోత్ శకుంతల, వాంకుడోత్ జగన్, రావూరి శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, తోటకూరి పిచ్చయ్య, ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, హన్మకొండ రమేశ్, నర్సింగ్ శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, గౌసుద్దీన్, అడప పుల్లారావు, ధరావత్ పాండ్యానాయక్, జడల వసంత, జడల వెంకటేశ్వర్లు, మాలోత్ కిశోర్, బానోత్ కుమార్, మంగీలాల్, ఎండీ హనీఫ్, ఉప్పు వెంకన్న, తాతా వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, సిద్దంశెట్టి నాగయ్య, బత్తుల శ్రీనివాసరావు, బద్దూలాల్, భూక్యా చందూనాయక్, మురళి, రాము, కోటి, కల్యాణ్ పాల్గొన్నారు.



కారేపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు హారతిపడుతున్న యువతులు

# వరదల్లో నేనే.. ఆపదలో నేనే..

- మరి ఖమ్మం ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎక్కడ?
- గొంగళిపురుగులా ఉన్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చా..
- హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్దా..
- మరింత అభివృద్ధి కోసం మరోసారి నన్ను దీవించి గెలిపించండి
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 27: ఖమ్మం ప్రజలు ఆపదలో ఉన్న వేళ తానే అండగా ఉన్నానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. చివరికి ఖమ్మంలో వర్షాలు వచ్చినా, మున్నేటి వరదలు వచ్చినా తానే ఎదురెళ్లి నగర ప్రజలను ఒడ్డుకుచేర్చానని గుర్తుచేశారు. మరి ఎన్నో గొప్ప పనులు చేశానంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఖమ్మం ప్రజలు కష్టాల్లో ఉన్న వేళ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కరోనా వేళ సాయమందించారో, వరదల వేళ వచ్చి బురదలో దిగి భుజం అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించిన ఆయన.. 23, 43, 46, 48, 53, 57 డివిజన్లలో రోడ్‌షోలలో మాట్లాడారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కి సంబంధించిన ఎన్నికలని అన్నారు. వాటి ఫలితాలు మన తలరాతను నిర్దేశిస్తాయని అన్నారు. అందుకని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో ఖమ్మాన్ని తీర్చిదిద్దానని అన్నారు. ఖమ్మం అభివృద్ధి గురించి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కూడా చాలా సందర్భాల్లో గొప్పగా చెప్పారని గుర్తుచేశారు. ఖమ్మం ఎలా అభివృద్ధి చెందిందో చెప్పేందుకు ఇంతకుమించిన నిదర్శనం ఏమీ ఉండదని అన్నారు. 40 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పుకుంటున్న తుమ్మల.. మొన్న వచ్చిన మున్నేరు వరదల్లో ఖమ్మం ప్రజలను కనీసం పలుకరించిన పాపనపోలేదని విమర్శించారు. ఖమ్మం మూడో పట్టణాన్ని మున్నేరు వరదలు చుట్టిముట్టిన వేళ అర్ధరాత్రిన వెళ్లి ప్రజలను కాపాడుకున్నానని అన్నారు. అంతటితోనే ఆగిపోకుండా విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రిటైనింగ్ వాల్ మంజూరు చేయించానని గుర్తుచేశారు. గతంలో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని తాను నేడు సీతాకోకచిలుకలా తీర్చిదిద్దానని గుర్తుచేశారు. ఎక్కడా దిక్కులేక ఇప్పుడు ఖమ్మమొచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఈ అభివృద్ధి అతనే చేసినట్లుగా చెప్పుకుంటుండడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇలాంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ మరింత అభివృద్ధి కోసం మరోసారి తనను దీవించి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, పడాల నాగరాజు, కన్నం వైష్ణవీ ప్రసన్నకృష్ణ, తోట గోవిందమ్మ రామారావు, పగడాల శ్రీవిద్య, మెంతుల శ్రీశైలం, కనకం భద్రయ్య, విజయ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఖమ్మంలో నగరంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ రోడ్‌షోకు హాజరైన జనం

# ‘పాలేరు’లో పరాయి వాళ్లకు చోటులేదు..

- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టండి
- తద్వారా మరింత అభివృద్ధికి బాటలు వేయండి
- ఖమ్మం రూరల్ పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

ఖమ్మం రూరల్, నవంబర్ 27: అభివృద్ధి చేసిన ప్రభుత్వానికే పట్టం కట్టాలని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తద్వారా మరింత అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చునని అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో సోమవారం పర్యటించిన ఆయన.. ఎంవీపాలెం, వెంకటగిరి, కాచిరాజుగూడెం తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనకు మరోసారి అత్యధిక మెజార్టీ అందించాలని, తద్వారా కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. పాలేరు నియోజకవర్గంలో పరాయి వాళ్లకు చోటు ఇవ్వవద్దని కోరారు. గడిచిన ఐదేళ్లలో ఏ ఒక్క రోజూ ఓ ఒక్క నాయకుడూ ఇక్కడికి వచ్చి ఇక్కడి ప్రజల బాగోగులు పట్టించుకోలేదని విమర్శించారు. స్థానికుడినైన తాను అక్కడి ప్రజలకు తోడుగా నిలిచానని, వారి కష్టసుఖాల్లో అండగా నిలబడ్డానని, తన శక్తి మేరకు వారికి సహాయ సహకారాలు అందించానని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అన్నారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటల గారడికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తాళ్లూరి జీవన్‌కుమార్, బెల్లం వేణుగోపాల్, యండపల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం రూరల్‌లో కందాళను గజమాలతో సన్మానిస్తున్న ప్రజలు, అభిమానులు

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అద్భుత అభివృద్ధి

- కాంగ్రెస్ పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పొరపాటున ఆ పార్టీ గెలిస్తే వీధికో ఎమ్మెల్యే తయారవుతారు
- సత్తుపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటవీరయ్య
- ‘సండ్ర’ను గెలిపించండి: బండి పార్థసారథిరెడి, సంభాని

సత్తుపల్లి టౌన్, నవంబర్ 27: సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అద్భుత అభివృద్ధి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహకారంతో నిధులు తెచ్చి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని వివరించారు. ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సత్తుపల్లి పట్టణంలో సోమవారం పర్యటించిన ఆయన.. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సంభాని చంద్రశేఖర్‌లతో కలిసి పలు వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొరపాటున ఆ పార్టీ గెలిస్తే వీధికో ఎమ్మెల్యే తయారవుతారని విమర్శించారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చాలా క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. ఆయనను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మోసాల కాంగ్రెస్‌ను నమ్మద్దని సూచించారు. కేసీఆర్ గొప్ప విజన్‌తోనే రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటినాయుడు మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత చంద్రబాబు తెలంగాణలో ఏ పార్టీకీ మద్దతు ప్రకటించలేదని అన్నారు. అయితే టీటీడీపీ నాయకులు మాత్రమ అభివృద్ధి చేసేవారికి మద్దతు తెలపాలని కోరారని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, కూసంపూడి మహేశ్, వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, ప్రవీణ్, చాంద్‌పాషా, విజయనిర్మల, గఫార్, రఫీ, మల్లూరు అంకమరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా, ప్రచారం సందర్భంగా సత్తుపల్లి పట్టణం గులాబీమయమైంది.



సత్తుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర రోడ్‌షోకు హాజరైన జనం